క్లుప్తంగా

ఉచిత ఆధార్ శిబిరానికి స్పందన



చిన్నారులకు ఆధార్ నమోదు చేస్తున్న దృశ్యం

రావికమతం: టి.అర్జాపురంలో ఆదివారం నిర్వహించిన ఉచిత చిల్డ్రన్ ఆధార్ నమోదు శిబిరం విజయవంతమైంది. స్థానిక గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ గ్రామాల నుంచి 80 మంది చిన్నారులకు ఆధార్ నమోదు చేశారు. టి.అర్జాపురం యూత్, రోలుగుంట కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు నాయుడు ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. సర్పంచ్ మడగల అర్జున, తదితరులు సహాయ సహకారాలు అందించారు.

నేటి నుంచి నూకాలమ్మతల్లి జాతర



నూకాలమ్మతల్లి అమ్మవారు

గొలుగొండ: డివిజన్ ప్రజల ఆరాధ్య దైవమైన లింగంపేట నూకాలమ్మతల్లి జాతర సోమవారం నుంచి ప్రారంభం కానుంది. తొమ్మిది రోజుల పాటు ఇక్కడ పెద్ద ఎత్తున తీర్థం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ఎడ్ల పందేలు, కబడ్డీ పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం కోసం గొలుగొండ, నర్సీపట్నం, చింతపల్లి, నాతవరం, రాజవొమ్మంగి ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు రానున్నారు. వీరికి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు, పోలీసులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

కర్షక సమావేశం విజయవంతం చేయాలి



సూర్రెడ్డిపాలెంలో రైతులను కలిసిన సీపీఎం నాయకుడు నాయినిబాబు

కె.కోటపాడు: కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరను ప్రకటించడంతోపాటు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే వరకూ సీపీఎం పోరాటం చేస్తుందని పార్టీ నాయకుడు గండి నాయినిబాబు తెలిపారు. సూర్రెడ్డిపాలెంలో ఆదివారం ఆయన రైతులను కలిశారు. కర్షకుల సమస్యలను ఢిల్లీ స్థాయిలో చాటి చెప్పేందుకు సీపీఎం ఆధ్వర్యంలో వచ్చే నెల 5న ఢిల్లీలో కర్షక సమావేశాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను చేసి కార్మికుల పొట్టకొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యర్రా దేముడు, ఈర్లె నాయుడుబాబు పాల్గొన్నారు.

725 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



పాడుగుపాలెంలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్య సహాయకుడు

కె.కోటపాడు: పశువుల్లో గాలికుంటు వ్యాధి రాకుండా ఉండడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు గాలికుంటు నివారణ టీకాలను వేస్తున్నట్లు ఎ.కోడూరు ఆర్బీకే పశువైద్య సహాయకుడు ఆర్.సాయికుమార్ తెలిపారు. ఆర్బీకే పరిధిలోని పాడుగుపాలెంలో ఆదివారం గాలికుంటు నివారణ టీకాలను పశువులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువుల నోటి, కాలిగిట్టల భాగంలో పుండ్లుగా ఏర్పడడంతోపాటు బాగా నీరసించి పోతాయని వివరించారు. అధిక ఉష్ణోగ్రత బారిన పడడం వల్ల మరణించే అవకాశం ఉంటుందన్నారు. ఎ.కోడూరు ఆర్బీకే పరిధిలో 725 పశువులకు టీకాలను వేశామని, మిగిలిన పాడి రైతులు తప్పనిసరిగా వేయించాలని సాయికుమార్ కోరారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601
సాక్షి

వర్షం.. రైతుల హర్షం



బుచ్చెయ్యపేట మండలంలో కురుస్తున్న వర్షం

నాతవరం: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో మెట్ట ప్రాంత భూములకు ఉపయోగం ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జీడి, మామిడి తోటలకు బాగా మేలు చేస్తుందని, పొలాల్లో పశువులకు మేతకు పశుగ్రాసం ఏపుగా పెరుగుతుందన్నారు. ఈ సమయంలో వర్షం కురవకపోతే భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండా కాలంలో తాగునీటికి ఇబ్బందులు వచ్చేవని అభిప్రాయపడుతున్నారు. మండలంలో పలు చోట్ల వేసిన రబీ వరి పంటకు మేలు కలుగుతుందన్నారు.

గొలుగొండలో కుండపోత వర్షం

గొలుగొండ: మండలంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కుండపోత వర్షం కురిసింది. సుమారుగా నాలుగు గంటల పాటు కురిసిన వర్షం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ వర్షంతో మెట్ట ప్రాంతాల్లో సరుగుడు, కూరగాయలు, చెరకు, జీడిమామిడి పంటలకు ఎంతో మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా వేసవిలో ఈ వర్షం వల్ల ఎండ తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం కలిగింది.

కె.కోటపాడు: మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షం కురిసింది. అల్పపీడన ద్రోణి కారణంగా రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షంతో రబీ వరిపంటతోపాటు కూరగాయల సాగుకు మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

బుచ్చెయ్యపేట: మండలంలో జోరు వర్షం కురిసింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు ఏకధాటిగా చిరుజల్లులతో కూడిన వర్షం పడింది. వేసవి ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం ఊరటనిచ్చింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలు సేద తీరారు. వర్షాకాలాన్ని తలపించేలా చలి గాలులు వీశాయి.



చౌడువాడలో కురుస్తున్న వర్షం

ఎండలకు ఎండిపోతున్న పంటలకు వర్షం మేలు చేయగా, పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం కురవడంతో రాక పోకలకు అంతరాయం కలిగింది.

దేవరాపల్లిలో 16 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

దేవరాపల్లి: దేవరాపల్లిలో ఆదివారం తెల్లవారుజాము నుంచి మోస్తరు వర్షం కురిసింది. అల్పపీడన ప్రభావంతో తేలికపాటి వర్షం కురవడంతో రహదారులపై జలమయమయ్యాయి. లోతట్టు పొలాల్లో సైతం వర్షపునీరు చేరింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వెరసి రైవాడ జలాశయం వద్ద 16 మిల్లీ మీటర్ల వర్షపాతంనమోదైంది.

ఉదయం వాన, మధ్యాహ్నం ఎండ

రోలుగుంట: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం భిన్న వాతావరణం నెలకొంది. ఉదయం ఆరు గంటల నుంచి 11:30 గంటల వరకూ ప్రతి అయిదు నిమిషాలకు వర్షం పడుతూనే ఉంది. దీంతో పొలం పనులకు వెళ్లేవారు, పాడి రైతులు కళ్లాలకు వెళ్లేందుకు ఇక్కట్లు పడ్డారు. బుచ్చింపేట, కొవ్వూరు గ్రామాల్లో నూకాలతల్లి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఇక్కట్లు పడ్డారు. గొడుగులు పట్టుకుని దర్శించుకున్నారు. మధ్యాహ్నం మాత్రం ఎండ కాసింది.



నాతవరంలో...



రోలుగుంటలో మధ్యాహ్నం కాస్తున్న ఎండ



కొవ్వూరు నూకాలతల్లి దర్శించుకోవడానికి వర్షంలో ఇక్కట్లు పడిన భక్తులు

నేత్ర శస్త్రచికిత్సలకు 25 మంది ఎంపిక



నేత్రాల పరీక్షిస్తున్న ఆప్తాలమిస్ట్ శివరాజాప్రసాద్

నాతవరం: సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు పేదలకు కనీసం సేవలందించేందుకు మానవతా దృక్పథంతో ఆలోచన చేయాలని మాజీ సర్పంచ్ కొండ్రు అప్పారావు తెలిపారు. ఆదివారం శృంగవరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆప్తాలమిస్ట్ పసగడుగుల శివరాజా ప్రసాద్ 65 మంది రోగులను పరీక్షించారు. వీరిలో 25 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. వీరికి పాయకరావుపేట హైమా నేత్రాలయం ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కార్డుపై ఉచితంగా చేస్తారన్నారు. మిగతా వారికి చుక్కల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కంటి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి మనిషి 40 ఏళ్లు దాటిన తర్వాత నేత్రాల చెకప్ చేయించుకోవాలన్నారు. పసర మందులు వేయడం వల్ల కంటి చూపు పోయే ప్రమాదం ఉందన్నారు. వైద్యాధికారిని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సంఘం అధ్యక్షుడు వి. మహాలక్ష్మి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

మాడుగుల రూరల్: కె.జె.పురం నుంచి అప్పలరాజుపురం పోవు రహదారి పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం కె.జె.పురం పాత పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఈ పనులకు కె.జె.పురం, వంటర్లపాలెం గ్రామ సర్పంచ్‌లు జామి రమణబాబు, అల్లాడ నాగేశ్వరావు టెంకాయలు కొట్టి ప్రారంభించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో మంజూరైన రూ.55 లక్షలతో రెండు కిలోమీటర్ల మేర రోడ్డు, మూడు చోట్ల కల్వర్టులు నిర్మించనున్నారు. 15 సంవత్సరాల తర్వాత శిథిలావస్థ రోడ్డుకు మోక్షం కలిగిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కె.జె.పురం పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము, నాయకులు కాళ్ల అప్పలనాయుడు, ఆదారి కన్నారావు, మళ్ల కన్నబాబు, కాళ్ల జగన్, భీశెట్టి జగ్గప్పారావు, పెంటకోట మాలినాయుడు, ఎం.వి.సత్యనారాయణ, ఆదారి గణేశ్, సూరిశెట్టి శ్రీను, కె.జె.పురం మాజీ సర్పంచ్ పెంటకోట అప్పారావు, వార్డు సభ్యులు ఆదారి వెంకట సూరిప్పారావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పోటీలు రేపు

దేవరాపల్లి: ఎం. అలమండలో నూకాంబిక అమ్మవారి జాతరను పురస్కరించుకుని మంగళవారం జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పోటీలను నిర్వహించనున్నట్లు సర్పంచ్, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాడి జగన్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందే ఎడ్ల బళ్లకు రూ.20 వేలు, రూ.16 వేలు, రూ.13 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల చొప్పున బహుమతులను అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలతోపాటు రాత్రికి పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

విజయీభవ..



విద్యార్థులను దీవిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, తల్లిదండ్రులు

నర్సీపట్నం: ఎంజేపీ ప్రభుత్వ బీసీ గురుకులంలో పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆదివారం వీడ్కోలు వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. కన్నవారి దీవెనలు కార్యక్రమంలో ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విజయీభవ అంటూ పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను దీవించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున ఉపాధ్యాయుల సూచనలను పరిగణలోకి తీసుకుని కష్టపడి చదవాలన్నారు. సీనియర్ విద్యార్థులను జూనియర్ విద్యార్థులు గౌరవించడం మంచి సాంప్రదాయమన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు వారి అనుభవాలను వెల్లడించారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ విద్యార్థి, పారిశ్రామికవేత్త రాజాబాబును ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను విద్యార్థులు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బాబ్జి, కమిటీ సభ్యులు కుంచా వెంకట రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఇళ్ల నిర్మాణాలు



జంపెన జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలు



విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

- ఉగాదికి ప్రారంభానికి 232 ఇళ్ల సిద్ధం

మాడుగుల: ఇళ్ల నిర్మాణాలు కలగా మారిన నిరుపేద కుటుంబాలకు జగనన్న గృహ నిర్మాణాల పథకం ఇప్పుడు వరంగా మారనుంది. స్థలంతోపాటు ఇంటి స్కీమ్‌లు కలిపితే ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల మేర లబ్ధి కలుగుతోంది. పట్టణాల్లోనైతే రూ. 20 లక్షల విలువ ఉంటుందని చెబుతున్నారు. మండలంలో 40 జగనన్న లేఅవుట్స్‌లో 894 ఇళ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, ఉగాదికి 232 ఇళ్లు ప్రారంభం కానున్నాయి. దాదాపుగా శ్లాబు దశ వరకు నిర్మాణాలు జరిగినవి 400 ఉండగా, వివిధ దశల్లో 262 ఇళ్లు ఉన్నాయి. జగనన్న లేఅవుట్‌లో తాగునీరు, విద్యుత్, వీధిరోడ్లు, తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ పనులు చకచకా పూర్తి చేస్తుండటంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు చెబుతున్నారు.

రెండు గ్రామాల్లో ఘనంగా నూకాలతల్లి పండగలు



కోవ్వూరులో నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



బుచ్చింపేటలో భక్తులకు ప్రసాద వితరణ

రోలుగుంట: మండలంలోని రెండు గ్రామాల్లో ఆదివారం నూకాలమ్మ పండగను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంతో ప్రసిద్ధి కలిగిన కొవ్వూరు కూడలిలో నూకాలతల్లి అమ్మవారిని దర్శించుకోవడానికి గ్రామస్తులతోపాటు రోలుగుంట, కె.నాయుడుపాలెం, అంట్లపాలెం తదితర గ్రామాల నుంచి భక్తులు వేకువజాము నుంచి తరలి వచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ నిర్వాహకులు భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆలయానికి వచ్చిన భక్తులు ప్రసాదంగా స్వీకరించారు. బుచ్చింపేటలో ఈ పండగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకున్నారు. గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ సమకూర్చిన ప్రసాదం పంచిపెట్టారు. సాయంత్రం భజనలు, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కె.జె.పురంలో ఘటాల ఊరేగింపు

మాడుగుల రూరల్: నూకాంబిక అమ్మవారి ఘటాలు ఊరేగింపు కె.జె.పురంలో ఆదివారం రాత్రి నుంచి నిర్వహించారు. ఈ నెల 21న కొత్త అమావాస్య పండగను పురస్కరించుకుని మూడు రోజుల పాటు అమ్మవారి ఘటాల ఊరేగింపు నిర్వహిస్తామని సర్పంచ్ జామి రమణబాబు, ఉప సర్పంచ్ కాళ్ల కోటమ్మ తెలిపారు. స్థానిక సతకంపట్టు నుంచి ఈ ఘటాలు ప్రారంభించారు.

'ఏపీ కో సేవా' అధ్యక్షునిగా ఈశ్వరరావు

అనకాపల్లిటౌన్ : ఏపీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సర్వీస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్(ఏపీ కో సేవా) అడ్‌హాక్ కమిటీ అధ్యక్షునిగా ఎస్.ఈశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్జీవోస్ భవనంలో ఆదివారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా సీహెచ్ రమణ, కోశాధికారిగా రామస్వామి, జిల్లా కో ఆర్డినేటర్‌గా బి.త్రినాథ్‌లు ఎన్నికయ్యారు.

భూసర్వే వేగవంతం చేయాలి

- సిబ్బందికి ఆర్డీవో జయరాం ఆదేశాలు



వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో జయరాం

రోలుగుంట: రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వ చేపట్టిన సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, జాప్యం చేయొద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం ఆయన స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రీసర్వే కోసం తహసీల్దార్ వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. దీనిలో భాగంగా తొలి విడత సర్వే చేసిన గ్రామాలు, రెండో విడత చేయాల్సిన గ్రామాల గురించి ఆరా తీశారు. ఈ మేరకు తొలి విడత అయిదు రెవెన్యూ గ్రామాల్లోనూ వెదుళ్లవలస రెవెన్యూకు సంబంధించి ఇంకా 20 ఖాతాలున్నాయని, ఆ గ్రామాల్లో ఆటోలో ప్రచారం చేసినా రైతులు అందుబాటులో లేరని ఆర్డీవోకి తహసీల్దార్ వివరించారు. రెండో విడత కోసం వై.బి.పట్నం, కంచుగుమల, కొండపాలెం, రోలుగుంట, బుచ్చింపేట సర్వే చేపట్టామని, రైతులకు సమాచారం ఇస్తున్నామన్నారు. సర్వేలో లోపాలుంటే ప్రధానంగా పట్టాదారు పాస్ పుస్తకంలో వివరాలను రైతులను అడిగి సరిపోల్చి భవిష్యత్ సమస్యలు రాకుండా చూడాలని భూ సర్వే డిప్యూటీ తహసీల్దార్ నరేంద్రబాబుకు సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ హెచ్.త్రివేణి ఉన్నారు.

రైతు పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

- పెద్దేరు ఆధునికీకరణకు రూ. 84.40 లక్షల మంజూరు
- వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రాజారామ్ హర్షం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రాజారామ్

మాడుగుల: ప్రజా సంకల్ప యాత్రలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు స్వయంగా చూసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సన్న, చిన్నకారు రైతులను ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. ఆదివారం పెద్దేరు ఆయకట్టు ప్రాంతమైన ఒమ్మలిలో రైతులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నీటి సంఘం మాజీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 సెప్టెంబర్‌లో అప్పటి సీఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలాశయం ప్రారంభించి జాతికి అంకితం చేశారన్నారు. ఈ నేపథ్యంలో శివారు ఆయకట్టుకు సాగు నీరందక సన్నకారు రైతులు నష్టపోతున్నారని, కాలువల ఆధునికీకరణ చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తీసుకెళ్లారన్నారు. వెంటనే రూ.84.40 లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ ఆధునికీకరణ పనులతో 38.200 కిలోమీటర్ల మేర సీసీలైనింగ్ పూర్తయితే 63 గ్రామాల్లో 45 వేల మంది రైతు కుటుంబాలకు శాశ్వత జీవనోపాధి ఉంటుందన్నారు. ఈ పనులు పూర్తయితే ప్రతి నీటిబొట్టు పొలాలకు చేరుతుందన్నారు. గత ప్రభుత్వ విప్ హోదాలో ముత్యాలనాయుడు ఈఎన్‌సీ అధికారులను తీసుకువచ్చి జలాశయం, రైతులు కష్టాలు వివరించారన్నారు. వీరు ప్రభుత్వానికి కచ్చితమైన నివేదిక అందజేయడంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎంకు ఆయకట్టు రైతులు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొద్దపు భాస్కరరావు, ఎంపీటీసీ గూడెపు సత్యవతి, భర్త హరికృష్ణ, జేడీపేట సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొద్దపు దేవునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనాథు జగ్గారావు, రుులమంచిలి రమణ, పర్రె రామునాయుడు, తాళ్లపురెడ్డి రాంబాబు, సత్యవరం ఎంపీటీసీ తలారి అప్పారావు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన రైతులు

గ్రామ పంచాయతీ కార్యాలయం, V.మాడుగుల

రేఖా నెం. 77/2023 తే. 20-03-2023ది

బహిరంగ వేలం మరియు టెండర్ ప్రకటన

విశాఖపట్నం జిల్లా V.మాడుగుల మండలం V.మాడుగుల గ్రామ పంచాయతీకి ఈ దిగువన పొందుపర్చిన షెడ్యూల్ 1లో ఉదహరించిన వాటికి టెండర్లు మరియు షెడ్యూలు 2లో ఉదహరించిన వాటికి బహిరంగ వేలము నిర్వహించబడును. తే.23-03-2023ది గురువారం ఉదయం 9 గంటల వరకు [illegible] లేదా వాయిదా వేయబడును. మిగతా వివరములు కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు 2లో ఉదహరించిన ప్రకారం ధరావత్తులు DD/ నగదు రూపంలో చెల్లించగలరు. బహిరంగ వేలంపాటలో పాల్గొనదలచిన వారు శ్రీ తహశీల్దార్ (మండల రెవెన్యూ అధికారి) వారిచే 2022 సంవత్సరములో జారీచేసిన రూ. 5,00,000/-లకు తక్కువ కాని మొతుబరి ధ్రువపత్రము సమర్పించవలెను. [illegible] DD/ పే ఆర్డర్/ నగదు రూపంలో చెల్లించి పాటలో పాల్గొనవలెను. [illegible] గ్రామ పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు. మిగతా వివరములు కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును. నగదు రూపంలో కూడా ధరావత్తులు స్వీకరించబడును.

షెడ్యూలు - 1

వ.నెం.	టెండర్ వివరాలు	చెల్లించవలసిన ధరావత్తు
1.	1) 2023-24 సం॥లకు గ్రామంలో పారిశుధ్య పనిపాట్లు & కార్యాలయ నిర్వహణ (పనులకు) కాంట్రాక్ట్ లేబర్ 19 మంది సప్లయి చేయుటకు 2) 2023-24 సం॥నకు మంచినీటి సరఫరా నిర్వహణ పనిపాట్లకు 5గురు సప్లయి చేయుటకు 3) 2023-24 సం॥నకు వీధి దీపములు నిర్వహణ పనిపాట్లకు 1 మనిషి సప్లయి చేయుటకు 4) లాబిటరీ మేస్త్రీ 2023-24 సం॥నకు ఒకరు	రూ॥ 1000/- (వెయ్యి రూపాయలు)
2.	పాత న్యూస్‌పేపర్ (ఒక Kg. రేటు పేర్కొనవలెను) నగదు సామాగ్రి తూకం ప్రాప్తికి అప్పగించబడును.	రూ॥ 100/- లు

షెడ్యూలు - 2

	బహిరంగ వేలం వివరములు	చెల్లించవలసిన ధరావత్తు DD/ పే ఆర్డర్/ నగదు రూపంలో స్వీకరించబడును	సాల్వెన్సీ లేని వారికి అదనపు ధరావత్తు DD/ పే ఆర్డర్/ నగదు రూపంలో స్వీకరించబడును
1.	2023-24 సం॥నకు రోజువారీ సోమవారం మరియు లక్ష్మివారం సంతలో ఆశీలు వసూలు చేసుకొనే హక్కుకు	రూ॥ 1,00,000/-లు రూపాయలు	రూ॥ 2,00,000/- రూపాయలు

షెడ్యూలు 2కి సంబంధించిన DD/ పే ఆర్డర్లు లేదా నగదు రూపంలో ప్రత్యేక అధికారి గ్రామ పంచాయతీ V.మాడుగుల పేరున చెల్లించగలరు. 2023 నెలలో తీసిన DDలు కానీ బ్యాంకు పే ఆర్డర్ కానీ చెల్లుబాటు కాగలదు. పై 2 షెడ్యూలులలో పేర్కొన్న టెండర్‌దారులు మరియు పాటదారులు వారివారి రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లు తప్పనిసరిగా తీసుకురావలెను. 2. [illegible] 3. షెడ్యూలు 1లో పనులకు దాఖలు చేయబడిన టెండర్ మొత్తములను పంచాయతీ వారు [illegible] శ్రీ జిల్లా కలెక్టర్ గారు, విశాఖపట్నం వారు మంజూరు చేసిన మొత్తములను మాత్రమే వారి అనుమతి పొందిన పిదప నిధుల లభ్యతను అనుసరించి చెల్లింపులు జరుపబడును. 4. షెడ్యూలు 2లో సూచించిన వేలంపాటలో పాల్గొనదలచిన వారు శ్రీ తహశీల్దార్ వారిచే 2022 సంవత్సరంలో జారీ చేయబడిన సాల్వెన్సీ ధ్రువపత్రం మాత్రమే అంగీకరించబడును. 5. చెల్లించవలసిన ధరావత్తు అదనపు ధరావత్తులు DD/ బ్యాంకు పే ఆర్డర్/ నగదు రూపంలో ప్రత్యేక అధికారి గ్రామ పంచాయతీ V.మాడుగుల పేరుపై స్వీకరించబడును. 6. రోజువారి మరియు వారపు సంత వేలంలో పాల్గొనేవారు కూడా అదనపు ధరావత్తు సొమ్ము లేకుండా రూ॥ 6,00,000/-లు రూపాయలు [illegible] ధ్రువపత్రం సమర్పించవలెను. 7. [illegible] 8. ప్రజా ప్రతినిధులు పాటలో పాల్గొనరాదు. 9. గ్రామ పంచాయతీకి ఏటువంటి బకాయి ఉన్న పాటలో పాల్గొనుటకు అనర్హులు. 10. షెడ్యూలు 1,2లో [illegible] 11. [illegible]

షెడ్యూలు - 3

	బహిరంగ వేలం వివరాలు	చెల్లించవలసిన ధరావత్తు (DD/ పే ఆర్డర్/ నగదు రూపంలో)
2	[illegible] 2023-24 సం॥నకు [illegible] 2023-24 సం॥నకు	రూ॥ 13,000/-లు రూపాయలు [illegible]

షెడ్యూలు 3కి సంబంధించిన నిబంధనలు వివరాలు ఈ క్రింద పొందుపరచడమైనది.
1. [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]
9. [illegible]
10. [illegible]
11. [illegible]
12. [illegible]
13. [illegible]

సం/- [illegible] నాయుడు
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ,
V.మాడుగుల, ఫోన్: 9985762390